# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 4-11-2025 | పేజీలు :5










# ఘనంగా గిరి ప్రదక్షిణ

గోవిందా.... నామ నామస్మరణతో మార్మోగిన నింబాచలం.

భక్తి శ్రద్ధలతో వెంట నడిచిన భక్తజనం.

3 లో



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై గ్రామసభలు.



**నాగిరెడ్డిపేట్, నవంబర్3 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి పై లబ్ధిదారులతో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించినట్టు ఎంపీడీవో లలిత కుమారి తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను పెంచుట, ప్రారంభం కానీ గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐకెపి ,వివోలు మండల పరిషత్ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభించని గృహాలకు మార్కింగ్ చేయుట, పురోగతిలో ఉన్న గృహాలకు అవసరమైన సామాగ్రి సమకూర్చుట తదితర విషయాలపై ప్రత్యేక కార్యచరణ చేపట్టినట్టు ఆమె తెలిపారు. అందులో భాగంగా రాఘవపల్లి, జప్తి జాన్కంపల్లి గ్రామాల్లోలబ్ధిదారులతో గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారి ,పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆత్మాకూర్ రోడ్డుపై గుంతలు పూడ్చివేత.



**నాగిరెడ్డిపేట్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మాకూర్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు సొసైటి ద్వారా మొరం వేసి పూడ్చి వేసినట్టు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన దాన్యాన్ని లారీలో నింపి రైస్ మిల్ కు పంపుతున్న క్రమంలో రోడ్డు పై లారీ దిగబడిపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపత్యంలో సొసైటీ ద్వారా రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరం వేసి పూడ్చి వేసి లారీలు వెళ్ళడానికి అనుకూలంగా మార్చినట్టు చైర్మన్ గంగారెడ్డి తెలిపారు.

# గన్నారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి లేదంటే నిరాహార దీక్ష చేపడతాం

**ఇందల్వాయి, నవంబర్ 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని అందాల ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గ్రామంలో తడిసిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరుగలం పండించిన పంట చేతికి వచ్చే సమయంలో మోంత తుపాన్ వల్ల తీవ్ర నష్టపోతున్న రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులకు ఏ విధంగా అయితే రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ గారు ఇటీవల గన్నారం గ్రామంలో తడిసిన ప్రతి ధాన్యం గింజ కొంటా అని ఏ విధంగా అయితే హామీ ఇచ్చారో ఆ హామీ మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. లేనిపోని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో కరోనా విపత్తు టైంలో కూడా రైతు బంధు ఇచ్చిన ఘనత తమ దేనని అన్నారు. రైతుబంధును కాస్త రైతు భరోసా అని పేరు మార్చుకొని రైతులను మోసం చేస్తుందని ఇదివరకు ఒకే ఒక్కసారి



రైతులకు రైతు భరోసా అందించారాని మూడు పంటలకు సంబంధించనా రైతు భరోసాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మింగేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని హామీలను నెరవేర్చిందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు నష్టం వాటిల్లకుండా రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. రైతులను మోసం చేసినట్లయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే జాతీయ రహదారి దిగ్బంధం చేసి రైతులకు అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి దాసు, మాజీ సర్పంచ్ పాశం కుమార్, మాజీ ఎంపిటీసీ మారంపల్లి సుధాకర్,ఇట్టేడి బాలు రెడ్డి, మొచ్చే సాయిలు,కుమ్మరి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో క్యారీ బ్యాగుల పంపిణీ

**ఇందల్వాయి, నవంబర్ 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలోనీ రెండు రేషన్ షాపుల్లో కాంగ్రెస్ పార్టీ క్యారీ బ్యాగ్ ల పంపిణిని ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోగో తో మరియు సి.ఎం రేవంత్ రెడ్డి చిత్ర పటంతో కూడిన క్యారి బాగులను సోమవారం లబ్ధిదారులకు పంపిణి చేసినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో: మాజీ గ్రామ అధ్యక్షులు బైరి రవి, గ్రామ ఉపాధ్యక్షులు ముడిగామా శ్రీనివాస్, ఇందల్వాయి తండా గ్రామ అధ్యక్షులు వసంతరావు, గ్రామ సీనియర్ నాయకులు, యువ నాయకులు వై గంగారం,నిఖిల్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, గంగరాజం,బోదిరే గంగాధర్,రేషన్ షాప్ డీలర్స్, బాల్ సాయిలు,జగ్గ ప్రవీణ్ పాల్గొన్నారు




# ఇస్రోజీవాడి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కామారెడ్డి రూరల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో డైరెక్టర్ పోచయ్య సొసైటీ కేంద్రాన్ని ప్రారంభించారు డైరెక్టర్ పోచయ్య మాట్లాడుతూ వడ్లు తేమ శాతం 16 17% ఉండాలన్నారు ఈ ఈ కార్యక్రమంలో ట్యాగ్ ఆపరేటర్ శివకుమార్ సొసైటీ ఇన్చార్జి శ్రీకాంత్ డైరెక్టర్ పోచయ్య కొత్త రాజు మాధనీ శంకర్ పద్మ రెడ్డి చెట్కూరి ప్రవీణ్ గాండ్ల శ్రీనివాస్ కొత్త శంకర్ కడారి మైపాల్ చెట్కూరి ప్రణీత్ గాండ్ల తిరుపతి కోకట్ల రమేష్ ఎంకపల్లి అంజయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఉప ఎన్నికల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

**ఇందల్వాయి, నవంబర్ 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరవం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హైదరాబాదులోని జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రభాత నగర్ 363 మంత్రితో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్న ఇందల్వాయి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు ఆయన ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోహిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# డయల్ 100 కు కాల్ చేసి తప్పుదోవ పట్టించిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**నిజాంబాద్ రూరల్: నవంబర్, 3 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం అందిస్తున్న డైల్ 100 సేవలను తప్పుదోవ పట్టించిన భీంగల్ మండలం దేవకపేట్ గ్రామ నివాసి చిగురాల రాజు. ధర్పల్లి మండలం ఓన్నాజిపేట గ్రామంలో తన బంధువుల ఇంటికి వచ్చి 31- 10 -2025 రోజు అర్ధరాత్రి మద్యం మత్తులో పలుమార్లు డయల్ 100 కు కాల్ చేసి పోలీసుల విధులను సమయాన్ని తప్పుదోవ పట్టినందుకు చిగురాల రాజు పై కేసు నమోదు చేసి సోమవారం నిజామాబాద్ కోర్ట్ నందు హాజరపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డైల్ 100 సేవలను తప్పు దోవ పట్టించిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ధర్పల్లి ఎస్సై ఎం కళ్యాణి మేడం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ అత్యవసర సమయంలో మాత్రమే డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని అన్నారు. అనవసరంగా కాల్ చేసి తప్పుదోవ పట్టిస్తే అట్టివారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



# కస్తూర్బా బాలికల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన



**నిజాంబాద్ రూరల్: నవంబర్, 3 (ప్రజా జ్యోతి):** ధర్పల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై ఎం కళ్యాణి. ఎస్సై మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీ సింగ్ లో భాగంగా సైబర్ నేరాలు వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వాడేటప్పుడు తమ డీపీలు పెట్టుకోవద్దు గుర్తు తెలియని లింక్సు ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయరాదు. మీకు ఎలాంటి లీగల్ సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు మంచిగా చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, చదివిన బడికి పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై ఎం కళ్యాణి సూచించారు.

# పైరవీలకు తావు లేకుండా కేసుల పరిష్కారం

**పోలీస్ ప్రజావాణిలో 27 ఫిర్యాదులు**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**




నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 27 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లను, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వివరించి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని ఆయన అన్నారు.

# కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించిన ఆర్మూర్ డివిజన్ పోలీసులు

**ఆర్మూర్ పోలీసుల సరికొత్త ఆలోచన**

**యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుంటుంది**

**పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 3 (ప్రజా జ్యోతి):** డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ మైదానం యందు 28 స్కూల్స్ నుండి 120 టీంలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం కబడి టోర్నమెంట్, వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఆర్మూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహించడం జరిగింది. కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ ల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రియమైన యువకులకు మీరందరూ ఈ కబడి టోర్నమెంట్, వాలీబాల్ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొని , ఆటలో స్ఫూర్తిని చూపించినందులకు ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు , మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా , మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా భావించాలి. ఈ రోజు మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే , జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు, మీరు ఆరోగ్యంగా ఉంటూ, మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశా నిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని



వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయి. మన బాధ్యతలు మనమే గుర్తించాలి. మంచి స్నేహితులను, మంచి అలవాట్లను ఎంచుకోవాలి. మీరు చేసిన ప్రతి మంచి పని , మీ కుటుంబాన్ని , సమాజాన్ని గర్వపడేలా చేస్తుంది. ఈ సందర్భంగా క్రీడాకారులు విద్యార్థులు వేసినటువంటి సే నోటు డ్రగ్, సే ఎస్ టు స్పోర్ట్స్ నాటిక కార్యక్రమము అందరిని ఆకర్షించడం జరిగింది. అనంతరం క్రీడాకారులకు బహుమతుల ప్రధానము పోలీస్ కమిషనర్ చేతులమీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ పి. సత్యనారాయణ గౌడ్ , హెడ్ మాస్టర్ కన్వీనర్ లక్ష్మీనర్సయ్య, మండలాధికారి శ్రీ రాజ గంగారం, ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరి ప్రదక్షిణ.

**భీమ్ గల్ నవంబర్ 3 ప్రజాజ్యోతి:** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన నింబాచల క్షేత్రంపై కార్తీక మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవముగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం భక్తి శ్రద్దలతో శ్రీ వారి ఆయుధమైన చక్రస్వాముల వారి కొండ ప్రదక్షిణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్యం మాదిరిగానే గర్భాలయంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తులసీ, విష్ణువుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం, సాయంత్రం పూట హోమము, బలి ప్రధానము జరిపారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భక్తి పారవశ్యంతో భక్త జనులు పాల్గొని స్వామి వారి ఆయుధమైన చక్రస్వామి వెంట నడిచారు. ఉత్సవ యోగ సంరక్షణ కొరకు శ్రీ చక్ర స్వాముల వారిచే నింబాచల గిరి ప్రదక్షిణ గావించారు.

గిరి ప్రదక్షిణకు బందో బస్తు ఏర్పాటు భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ కు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై సందీప్, తో పాటు సివిల్ పోలీసులు, మహిళ పోలీసులు బందోబస్తు లో పాల్గొన్నారు.







# దక్షిణ కాశీలో కార్తీక శోభ

**భిక్కనూరు, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** భిక్కనూరు పట్టణంలోని సుప్రసిద్ధ స్వయంభు శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయానికి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పరమేశ్వరుని దర్శించుకోవడానికి చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో ఆలయంలో పండగ వాతావరణం నెలకొంది, భక్తులు పెద్ద ఎత్తున దీపాల వెలిగించి, ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# నడి చౌరస్తాలో నిరసన

**- పెద్ద ఎత్తున నిరసన తెలిపిన బీజేపీ కార్యకర్తలు**

**- సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఉప్పరి రమేష్**

**భిక్కనూరు, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) :** భిక్కనూరు పట్టణంలో సోమవారం బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూరపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భిక్కనూరు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండి దేశ సైనికులను మరియు దేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని, దేశం కోసం సైనికులు ప్రాణాలు తెగించి దేశ మరియు ప్రజా రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పనంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నటువంటి సైనికుల పట్ల ముఖ్యమంత్రి అయ్యుండి అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా సిగ్గుచేటని, ఇటువంటి ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదని, ఇంత దిగజారి మాట్లాడడం సరి కాదన్నాడు. తను మాట్లాడిన మాటలను వెనక్కు తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్ పొన్నాల రంజిత్, మరియు మండలాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నరసింహులు,యాదగిరి గౌడ్,రవీందర్ రెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చీకట్లో ఇక్కట్లు

**భిక్కనూరు,నవంబర్ 3 ప్రజా జ్యోతి:** భిక్కనూరు పట్టణంలోని తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడు దేవుని భరత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కి వినతి పత్రాన్ని సమర్పించాడు ఈ సందర్భంగా దేవుని భరత్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ ఆలయ సమీపంలో గల వంతెన వద్ద లైట్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ స్వయంభూ సిద్ధరామేశ్వర లింగ ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందిగా ఉందని, గురజాకుంటా,రేగట్లపల్లి గ్రామాల ప్రజలు ఈ దారి గుండా నే వెళ్లాలి కాబట్టి, అక్కడ ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు వేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ద్వారా కోరాడు ఈ కార్యక్రమంలో విజయ్, రంజిత్, దేవేందర్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# లొంక ఆలయాన్ని దర్శించుకున్న జెడ్పి డిప్యూటీ సీఈవో

**నిజామాబాదు రూరల్: నవంబర్, 3 (ప్రజా జ్యోతి):** శ్రీ లంక రామస్వామి ఆలయ మహా క్షేత్రాన్ని సోమవారం దర్శించుకున్న జడ్పి డిప్యూటీ సీఈవో సాయన్న.సిరికొండ మండల కేంద్రం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అడవిలో గల స్వయంభు సాక్షాత్ శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి ఆలయ మహాక్షేత్రమును కార్తీక మాసం సందర్భంగా సోమవారం నిజామాబాద్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్న సతీసమేతంగా స్వయంభు శివలింగానికి అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డిప్యూటీ సీఈఓను కోరగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఆలయ అభివృద్ధి కొరకు అందిస్తానని సీఈఓ తెలపడం జరిగింది. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు దండాల నాగరాజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అవదూత గంగాధర్, బాడాల సంతోష్,తాళ్ల ధనుంజయ్, రాజేశ్వర్,గాండ్ల చిరంజీవి, బాలయ్య, సాంబయ్య, రాజన్న,నరేష్,ప్రశాంత్,సందీప్, పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా





**- ఎమ్మెల్యే మదన్ మెహన్**

**ఎల్లారెడ్డి, నవంబర్ -3(ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుత అని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. పట్టణంలోని 3కోట్లతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్లారెడ్డి పెద్ద చెరువుపై ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టంను రాత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి పెద్దచెరువును ఆధునిక సదుపాయాలతో ముస్తాబు చేయాలని మా లక్ష్యం. పార్క్, ఫుడ్ కోర్టులు, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలతో పెద్దచెరువు ప్రాంతం ప్రజల వినోదానికి, విశ్రాంతికి చక్కని ప్రదేశంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయ్యాక పెద్దచెరువు ఎల్లారెడ్డి పట్టణానికి ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారనుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం వద్దు - కారుముద్దు

**టిఆర్ఎస్ లోకి భారీ చేరికలు**

**భిక్కనూరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి,మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరాడు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కోసం స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ

**ఎల్లారెడ్డి నవంబర్ - 3(ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం కోసం అనువైన ప్రభుత్వ స్థలాన్ని సోమారం ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి సామాజిక ఆరోగ్య అధికారి, పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా స్థలాన్ని ఎంపిక చేసి ఆరోగ్య శాఖకు అప్పగిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి సప్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**భిక్కనూరు, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** భిక్కనూరు పట్టణంలోని గ్రామపంచాయతీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి అధ్యక్షాతన ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో లబ్ధిదారులకు రెండు మూడు రోజులలో ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాల్సిందిగా కోరారు. మంజూరు అయినా లబ్ధిదారులకు రుణం అవసరం ఉంటే ఐకెపి సిబ్బంది ద్వారా మంజూరు చేపించి ఇస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థులు టెక్నాలజీని పెంపొందించుకోవాలి

**ఎల్లారెడ్డి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):ఐ** ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ జిల్లా మేనేజర్ రఘు తేజ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పు టికప్పుడు టెక్నాలజీని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్య అభివృద్ధికి పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంచుకొని ఉద్యోగ మార్కెట్ కు సన్నద్ధం కావాలన్నారు. తమ సామర్థ్యాలను వెలికితీయడానికి ప్రతి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రకాంత్, అధ్యాపకులు శంకరయ్య, శివకుమార్, రాజు, శివశంకర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



